క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే మందుల సామేల్ పర్యటన

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే మందుల సామేల్ శనివారం పర్యటించనున్నట్లు కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా యాట పెంటయ్య


యాట పెంటయ్య

తుర్కపల్లి: బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మాధాపూర్ గ్రామానికి చెందిన యాట పెంటయ్యను నియమిస్తూ శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు కషి చేసిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులుగా రాజు, సాహేశ్


గుండ్ల రాజు యాదవ్


డబ్బీకార్ సాహేశ్

భూదాన్‌పోచంపల్లి : బీజేపీ మండల అధ్యక్షుడిగా మండంలోని దేశ్‌ముఖి గ్రామానికి చెందిన గుండ్ల రాజు యాదవ్‌ను, పట్టణ అధ్యక్షుడిగా డబ్బీకార్ సాహేశ్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ శుక్రవారం నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానన్నా రు.నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్య క్ష, ప్రధాన కార్యదర్శులు పాశం భాస్కర్, ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, చింతల రామకృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు.

క్రమశిక్షణ చర్యలు తప్పవు

సంస్థాన్ నారాయణపురం: పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని బీజేపీ రాష్ట్ర నాయకుడు దోనూరి వీరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనగోని దేవందర్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తులపై జిల్లా అధ్యక్షుడికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్, తంగేళ్ళ సత్తయ్య, మహేందర్‌రెడ్డి, కిరణ్, యాదగిరి, శంకర్ నల్లమాస రాములు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ఇంటింటి ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, జ్ఞాన వేదిక సభ్యులు

రాజాపేట : మండలంలోని బొందుగుల గ్రామంలో త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, జ్ఞాన వేదిక సభ్యులు దేవేంద్ర, పంచాక్షరీలు మాట్లాడుతూ భగవద్గీతతోనే ముక్తికి మార్గం సులభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, జ్ఞాన వేదిక భువనగిరి, జనగామ, చేర్యాల, తొర్రూర్ కమిటి సభ్యులు రామరాజు, సాయిరాజ్, అశోక్, ఉపేందర్, లింగస్వామి, రాము, రామకృష్ణ, సూరజ్, లత, ధనలక్ష్మి, కవిత, లావణ్య, మంజుల తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్ పర్సన్‌ను కలిసిన నాయకులు


మున్సిపల్ చైర్‌పర్సన్ కవితను సన్మానిస్తున్న బీసీ సంఘం నాయకులు

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన గుర్రం కవితా లక్ష్మీనర్సింహారెడ్డిలను శుక్రవారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు పల్లెపంగ నర్సింహ, బుంగ యాదయ్య, బీసు మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మహా శివరాత్రి వేడుకలు

భువనగిరి జిల్లా వ్యాప్తంగా మహా శివరాత్రి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే శైవక్షేత్రాలు భక్తులతో కిటకిట లాడాయి. స్వామి వారి దర్శ నం కోసం భక్తులు ఉద యం నుంచే బారులుదీరారు. హర హర మహాదేవ శంభో శంకరా అంటూ భక్తులు శివనామస్మరణ చేస్తూ స్వామిని దర్శించుకు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. పలు ఆలయాల్లో సామూహిక వ్రత పూజలు చేశారు. శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


భువనగిరి : పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో అభిషేకం చేస్తున్న భక్తులు


భువనగిరి : శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న


యాదగిరిగుట్టరూరల్: సైదాపురం శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య


సంస్థాన్ నారాయణపురం : శివలింగానికి అభిషేకాలు చేస్తున్న భక్తులు


మోటకొండూరు : చాడ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ..


మోత్కూరు : పూజలు నిర్వహిస్తున్న భక్తులు


రామన్నపేట : మలన్నగుట్టపై పూజలు చేస్తున్న రామన్నపేట కోర్టు జడ్జీలు ఎ.ప్రదీప్, ఎస్.చందన


మోత్కూరు : రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


భువనగిరి : శివుడి విగ్రహానికి పూజలు చేస్తున్న మహిళలు


భువనగిరిరూరల్ : ముత్తిరెడ్డిగూడెం శివాలయం వద్ద అగ్నిగుండం దాటుతున్న భక్తులు


బొమ్మలరామారం : శివలింగానికి అభిషేకాలు నిర్వహిస్తున్న భక్తులు


ఆలేరు రూరల్ : కొలనుపాక శివాలయంలో అభిషేకాలు చేస్తున్న భక్తులు


భూదాన్‌పోచంపల్లి : శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు



భువనగిరి : పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు


భువనగిరి : భక్తులతో కిటకిటలాడుతున్న పచ్చలకట్ట సోమేశ్వరాలయం


భువనగిరి : శివుడి విగ్రహం ఎదుట పూజలు చేస్తున్న మహిళలు


బీబీనగర్: మహాదేవ్‌పురం వేణుగోపాల స్వామి ఆలయంలో అభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే


బీబీనగర్: ఉమా మహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్


ఆత్మకూరు(ఎం) : పూజలు నిర్వహిస్తున్న భక్తులు


గుండాల: పూజలు చేస్తున్న భక్తులు


అడ్డగూడూరులో..


తుర్కపల్లి : శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో..


భువనగిరి : పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మండల స్థాయి సాంస్కృతిక ఉత్సవాలు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ జన్నాయికోడె అమృతమ్మ-శంకరయ్య జ్ఞాపకార్థం శుక్ర వారం నేతాజీ యువజన మండలి, శివాజీ యువజన మండలి సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయి సాంస్కృతి క ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం గౌడ్, ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, జన్నాయికోడె నగేష్, జన్నాయికోడె యుగంధర్, నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు పి. శ్యంతన్‌రాజు శివాజీ యువజన మండలి అధ్యక్షుడు కోరె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి బోరు పనులు ప్రారంభం


బోరు వేయిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీ వద్ద మంచినీటి బోరు పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, శివాజీ యూత్ అధ్యక్షుడు కోరె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు చైర్మన్‌కు సన్మానం


సన్మానం చేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : భువనగిరి మీదుగా వరంగల్‌కు వెళ్తున్న తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ అస్మతుల్లా హుస్సేన్‌ను శుక్రవారం భువనగిరి పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు కలిసి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అవైజ్‌చిస్తీ, నాయకులు మజహర్, రాషేద్, సలావుద్దీన్, అతహార్, ఇంతియాజ్, అబేద్‌అలీ, ఎండీ జలీల్, ఎండీ ఇస్తియాక్ పాల్గొన్నారు.

బీసీలంతా ఏకం కావాలి

బీబీనగర్: చట్టసభల్లో వాటా సాధించాలంటే బీసీలంతా ఏకం కావాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ అన్నారు. బీసీల వాటా సాధిస్తామనే నినాదంతో బీసీ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర శుక్రవారం మండలంలోని కొండమడుగు మెట్టు వద్దకు చేరుకుంది. పాదయాత్రకు స్థానిక బీసీ సంఘం నాయకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజయ్య, నాగరాజు, సంజీవ, సుదర్శన్, సిద్దేశ్వర్, నరేందర్ పాల్గొన్నారు.

ఆలయ పునః ప్రారంభోత్సవ పూజలు


హోమం నిర్వహిస్తున్న భక్తులు

తుర్కపల్లి: మండలంలోని మాధాపూర్ గ్రామంలో గల పురాతన శివాలయం పునః ప్రారంభోత్సవ పూజలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి హోమం, రుద్రభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింత బాలయ్య, తాజా మాజీ సర్పంచ్ యాట పోషమణి పెంటయ్య, కొమ్మిరిశెట్టి నర్సింహులు, సుంకరి శెట్టయ్య, బాల్‌లింగం, కొమురయ్య, నరేశ్, రమేశ్, బాలయ్య, కైలాసం, క్రిష్ణ పాల్గొన్నారు.

మల్లన్నగుట్ట బ్రహ్మోత్సవాలు ప్రారంభం


ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

రామన్నపేట : మండలంలోని నిధానపల్లి మల్లన్న గుట్టపై కొలువై ఉన్న శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ అనంతరం మహన్యాసపూర్వక మహారుద్రాభిషేకం చేశారు.అనంతరం నంది విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. 9న స్వామి వారి కల్యాణం, 10న అగ్నిగుండాలు(తెల్లవారితే సోమవారం) నిర్వహించనున్న ఎండోమెంట్ ఆఫీసర్ అంబటి నాగిరెడ్డి, తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతోజు సత్యనారాయణశాస్త్రి అర్చకత్వంలో రామన్నపేట మున్సిఫ్‌కోర్టు, అధనపుకోర్టు జడ్జీలు ఎ.ప్రదీప్, ఎస్. చందన, ఎంపీఓ వూట్కూరి అంజిరెడ్డి, నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ గోగు పద్మాసత్తయ్య, తాజామాజీసర్పంచ్ గుత్తా నర్సిరెడ్డి, మండలకాంగ్రెస్‌అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మేడి రవిచంద్ర, శ్రీనివాస్‌రెడ్డి, పున్న రమేష్, పిట్ట వెంకట్‌రెడ్డి, నల్ల వెంకట్‌రెడ్డి, కొండ బుచ్చిబాబు, మల్లేశం, శేఖర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం


అడ్డగూడూరు : ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు


భువనగిరిరూరల్ : నగదు అందజేస్తున్న మందడి లక్ష్మీనర్సింహా రెడ్డి

అడ్డగూడూరు : మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన గుజ్జరి మధు (40) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య సహకారంతో రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లంభట్ల రవీందర్, బొమ్మగాని లక్ష్మయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : చందుపట్ల పీఏసీఎస్ ప రిధిలోని గౌసనగర్‌కు చెందిన నల్లమాస బాలయ్య మృతి చెందాడు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ.30 వేల ఆర్థికసాయాన్ని శుక్రవారం పీఏసీఎస్ చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహా రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నల్లమాస రమేష్ గౌడ్, సఎలిమినేటి మల్లారెడ్డి, సీఈఓ దంతూరి నర్సింహ పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం


అడ్డగూడూరు : చౌల్లరామారంలో కేక్ కట్ చేస్తున్న మహిళలు

భువనగిరి రూరల్ : మండలంలోని తిమ్మాపురం, తాజ్‌పూర్, బస్వాపురం, అనాజీపురం గ్రామాల్లో మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తిమ్మాపురం గ్రామంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ నరాల నిర్మల, గునుగుంట్ల కల్పన, ర్యాకల సంతోష, ఉడుత శారద, కంచి లలిత, నానెం పద్మ, జమ్ముల హేమలత, మట్ట పారిజాత తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా విభాంగ అధ్యక్షురాలు నోముల మమత, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూధన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, మెరుగు శశికళ, వారాల కృష్ణవేణి, ఇందిరమ్మ, వారాల నిర్మల, లక్ష్మి, నాయకులు చింతల శ్రీశైలం, పానుగంటి లింగస్వామి, జింక జంగయ్య, యంజాల చంద్రయ్య బుడ్డ యాదగిరి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకురాలు చిదుగుళ్ల యాదమ్మను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, మండల అధ్యక్షుడు గంగదేవి సైదులు, జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజు శ్రీనివాస్‌చారి, నాయకులు బొజ్జ బాలయ్య, బోయ యాదయ్య, పద్మ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని అల్లందేవిచెర్వు గ్రామంలో శుక్రవారం అఖిల భారత మహిళ సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు దోనూరి నిర్మల, గుండు జయమ్మ, గంగాదేవి పుష్పమ్మ, పద్మ, సుశీల, రామేశ్వరి, యాదమ్మ పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : మహిళా దినోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు


భువనగిరిరూరల్ : మహిళలను సన్మానిస్తున్న సత్తిరెడ్డి